# సంఖ్యా కాండము 35వ అధ్యాయము

## పురములు

1 మరియు యెరికో యొద్ద యొర్దానుకు సమీపమైన మోయాబు మైదానములలో యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను.
2– ఇశ్రాయేలీయులు తాము పొందు స్వాస్థ్యములో లేవీయులు నివసించుటకు వారికి పురములను ఇయ్యవలెనని వారి కాజ్ఞాపించుము;
ఆ పురముల చుట్టునున్న పల్లెలను లేవీయులకియ్యవలెను. 3 వారు నివసించుటకు ఆ పురములు వారివగును. వాటి పొలములు వారి
పశువులకును వారి మందలకును వారి సమస్త జంతువులకును ఉండవలెను. 4 మీరు లేవీయులకిచ్చు పురముల పల్లెల ప్రతి పురము
యొక్క గోడ మొదలుకొని చుట్టు వెయ్యి మూరలు5 మరియు మీరు ఆ పురముల వెలుపటనుండి తూర్పు దిక్కున రెండువేల మూరలను,
దక్షిణ దిక్కున రెండువేల మూరలను, పడమటి దిక్కున రెండు వేల మూరలను, ఉత్తర దిక్కున రెండువేల మూరలను కొలవవలెను. ఆ
నడుమ పురముండవలెను. అది వారి పురములకు పల్లెలగా నుండును. 6 మరియు మీరు లేవీయులకిచ్చు పురములలో ఆరు ఆశ్రయ
పురములుండవలెను. నరహంతకుడు వాటిలోనికి పారిపోవునట్లుగా వాటిని నియమింపవలెను. అవియుగాక నలువది రెండు పురము
లను ఇయ్యవలెను. 7 వాటి వాటి పల్లెలతో కూడ మీరు లేవీయులకు ఇయ్యవలసిన పురములన్నియు నలువదియెనిమిది. 8 మీరు
ఇచ్చు పురములు ఇశ్రాయేలీయుల స్వాస్థ్యములో నుండియే ఇయ్యవలెను. మీరు ఎక్కువైనదానిలో ఎక్కువగాను, తక్కువైనదానిలో తక్కువ
గాను ఇయ్యవలెను.

**Numbers 35** : ***The cities of the Levites.*** 35:1 And the LORD spake unto Moses in the plains of Moab by Jordan *near* Jericho, saying, 35:2 Command the children of Israel, that they give unto the Levites of the inheritance of their possession cities to dwell in; and ye shall give *also* unto the Levites suburbs for the cities round about them. 35:3 And the cities shall they have to dwell in; and the suburbs of them shall be for their cattle, and for their goods, and for all their beasts. 35:4 And the suburbs of the cities, which ye shall give unto the Levites, *shall reach* from the wall of the city and outward a thousand cubits round about. 35:5 And ye shall measure from without the city on the east side two thousand cubits, and on the south side two thousand cubits, and on the west side two thousand cubits, and on the north side two thousand cubits and the city *shall be* in the midst: this shall be to them the suburbs of the cities. 35:6 And among the cities which ye shall give unto the Levites *there shall be* six cities for refuge, which ye shall appoint for the manslayer, that he may flee thither: and to them ye shall add forty and two cities. 35:7 *So* all the cities which ye shall give to the Levites *shall be* forty and eight cities: them *shall ye give* with their suburbs. 35:8 And the cities which ye shall give *shall be* of the possession of the children of Israel: from *them that have* many ye shall give many; but from *them that have* few ye shall give few: every one shall give of his cities unto the Levites according to his inheritance which he inheriteth.

## ఆశ్రయపురములు

9 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను – నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము 10 మీరు యొర్దాను దాటి కనాను
దేశములోనికి వెళ్లిన తరువాత 11 ఆశ్రయపురములుగా ఉండుటకు మీరు పురములను ఏర్పరచుకొనవలెను. 12 పొరబాటున ఒకని
చంపినవాడు వాటిలోనికి పారిపోవచ్చును. తీర్పు పొందుటకై నరహంతకుడు సమాజము నెదుట నిలుచువరకు వాడు మరణశిక్ష నొంద
కూడదు గనుక ప్రతిహత్య చేయువాడు రాకుండ అవి మీకు ఆశ్రయపురములుగా ఉండును. 13 మీరు ఇయ్యవలసిన ఆ పురములలో
ఆరు ఆశ్రయపురములుండవలెను. 14 వాటిలో యొర్దాను ఇద్దరిని మూడు పురములను ఇయ్యవలెను, కనాను దేశములో మూడు
పురములను ఇయ్యవలెను. అవి మీకు ఆశ్రయపురములుగా ఉండును. 15 పొరబాటున ఒకని చంపిన యెవడైనను వాటిలోనికి పారి
పోవునట్లు ఆ ఆరు పురములు ఇశ్రాయేలీయులకును పరదేశులకును మీ మధ్య నివసించువారికిని ఆశ్రయమైయుండును. 16ఒకడు
చచ్చునట్లు వానిని ఇనుప ఆయుధముతో కొట్టువాడు నరహంతకుడు ఆ నరహంతకునికి నిశ్చయముగా మరణశిక్ష విధింపవలెను.
17 ఒకడు చచ్చునట్లు మరియొకడు రాతితో వానికొట్టగా దెబ్బ తినినవాడు చనిపోయిన యెడల కొట్టినవాడు నరహంతకుడగును. ఆ
నరహంతకుడు నిశ్చయముగా మరణశిక్ష నొందును.18 మరియు ఒకడు చచ్చునట్లు మరియొకడు చేతికఱ్ఱతో కొట్టగా దెబ్బ తినినవాడు
చనిపోయిన యెడల కొట్టినవాడు నరహంతకుడగును. ఆ నరహంతకుడు నిశ్చయముగా మరణశిక్ష నొందును. 19 హత్య విషయములో
ప్రతిహత్య చేయువాడు తానే నరహంతకుని చంపవలెను. 20 వాని కనుగొనినప్పుడు వాని చంపవలెను. ఒకడు చచ్చునట్లు వాని
పగపట్టి పొడిచినను, లేక పొంచియుండి వానిమీద దేనినైనను వేసినను, లేక ఒకడు చచ్చునట్లు వైరమువలన చేతితో వాని కొట్టినను,
కొట్టినవాడు నరహంతకుడు, నిశ్చయముగా వాని చంపవలెను. 21 నరహత్య విషయములో ప్రతి హత్య చేయువాడు ఆ నరహంతకుని
కనుగొనినప్పుడు వాని చంపవలెను. 22 అయితే పగపట్టక హఠాత్తుగా వానిని పొడిచినను, పొంచియుండక వానిమీద ఏ ఆయుధము

నైన వేసినను, 23 వాని చూడక ఒకడు చచ్చునట్లు వానిమీద రాయి పడవేసినను, దెబ్బతినినవాడు చనిపోయినయెడల కొట్టిన వాడు
వానిమీద పగపట్టలేదు, వానికి హానిచేయ గోరలేదు. 24 కాబట్టి సమాజము ఈ విధులను బట్టి కొట్టిన వానికిని హత్యవిషయములో
ప్రతి హత్య చేయువానికిని తీర్పు తీర్చవలెను. 25 అట్లు సమాజము నరహత్య విషయములో ప్రతిహత్య చేయువాని చేతిలోనుండి ఆ
నరహంతకుని విడిపింపవలెను. అప్పుడు సమాజము వాడు పారిపోయిన ఆశ్రమ పురమునకు వాని మరల పంపవలెను. వాడు పరిశుద్ధ
తైలముతో అభిషేకించబడిన ప్రధాన యాజకుడు మృతినొందు వరకు అక్కడనే నివసింపవలెను. 26 అయితే ఆ నరహంతకుడు
ఎప్పుడైనను తాను పారిపోయి చొచ్చిన ఆశ్రమపురము యొక్క సరిహద్దును దాటి వెళ్లునప్పుడు 27 నరహత్య విషయములో ప్రతి హత్య
చేయువాడు ఆశ్రమపురము యొక్క సరిహద్దు వెలుపట వాని కనుగొనినయెడల, ఆ ప్రతి హంతకుడు ఆ నరహంతకుని చంపినను వాని
మీద ప్రాణముతీసిన దోషము ఉండదు. 28 ఏలయనగా ప్రధాన యాజకుడు మృతినొందువరకు అతడు ఆశ్రమపురములోనే నివసింప
వలెను. ప్రధాన యాజకుడు మృతినొందిన తరువాత ఆ నరహంతకుడు ఈన స్వాస్థ్యమున్న దేశమునకు తిరిగి వెళ్లవచ్చును. 29 ఇవి మీ
సమస్త నివాసస్థలములలో మీ తరతరములకు మీకు విధింపబడిన కట్టడ. 30 ఎవడైనను ఒకని చావగొట్టిన యెడల సాక్షుల నోటి
మాటవలన ఆ నరహంతకునికి మరణశిక్ష విధజంపవలెను. ఒక సాక్షిమాట మీదనే యెవనికిని మరణశిక్ష విధింపకూడదు. 31 చావ
తగిన నరహంతకుని ప్రాణముకొరకు మీరు విమోచన ధనమును అంగీకరింపక నిశ్చయముగా వానికి మరణశిక్ష విధింపవలెను.
32 మరియు ఆశ్రమపురమునకు పారిపోయినవాడు యాజకుడు మృతినొందక మునుపు స్వదేశమందు నివసించునట్లు వానిచేత
విమోచన ధనమును అంగీకరింపకూడదు. 33 మీరుండు దేశమును అపవిత్రపరచకూడదు; నరహత్య దేశమును పవిత్రపరచును
గదా. దేశములో చిందిన రక్తము నిమిత్తముచిందించిన వాని రక్తమువలననే ప్రాయశ్చిత్తము కలుగును గాని మరి దేనివలనను కలుగదు.
34 మీరు నివసించు దేశమును అపవిత్ర పరచకూడదు. అందులో నేను మీ మధ్యను నివసించుచున్నాను. నిజముగా యెహోవా అను
నేను ఇశ్రాయేలీయుల మధ్య నివసించుచున్నాను.

***The cities of refuge, The laws about murder.*** 35:9 And the LORD spake unto Moses, saying, 35:10 Speak unto the children of Israel, and say unto them, When ye be come over Jordan into the land of Canaan; 35:11 Then ye shall appoint you cities to be cities of refuge for you; that the slayer may flee thither, which killeth any person at unawares. 35:12 And they shall be unto you cities for refuge from the avenger; that the manslayer die not, until he stand before the congregation in judgment. 35:13 And of these cities which ye shall give six cities shall ye have for refuge. 35:14 Ye shall give three cities on this side Jordan, and three cities shall ye give in the land of Canaan, *which* shall be cities of refuge. 35:15 These six cities shall be a refuge, *both* for the children of Israel, and for the stranger, and for the sojourner among them: that every one that killeth any person unawares may flee thither. 35:16 And if he smite him with an instrument of iron, so that he die, he *is* a murderer: the murderer shall surely be put to death. 35:17 And if he smite him with throwing a stone, wherewith he may die, and he die, he is a murderer: the murderer shall surely be put to death. 35:18 Or *if* he smite him with an hand weapon of wood, wherewith he may die, and he die, he *is* a murderer: the murderer shall surely be put to death. 35:19 The revenger of blood himself shall slay the murderer: when he meeteth him, he shall slay him. 35:20 But if he thrust him of hatred, or hurl at him by laying of wait, that he die; 35:21 Or in enmity smite him with his hand, that he die: he that smote *him* shall surely be put to death; *for* he *is* a murderer: the revenger of blood shall slay the murderer, when he meeteth him. 35:22 But if he thrust him suddenly without enmity, or have cast upon him any thing without laying of wait, 35:23 Or with any stone, wherewith a man may die, seeing *him* not, and cast *it* upon him, that he die, and *was* not his enemy, neither sought his harm: 35:24 Then the congregation shall judge between the slayer and the revenger of blood according to these judgments: 35:25 And the congregation shall deliver the slayer out of the hand of the revenger of blood, and the congregation shall restore him to the city of his refuge, whither he was fled: and he shall abide in it unto the death of the high priest, which was anointed with the holy oil. 35:26 But if the slayer shall at any time come without the border of the city of his refuge, whither he was fled; 35:27 And the revenger of blood find him without the borders of the city of his refuge, and the revenger of blood kill the slayer; he shall not be guilty of blood: 35:28 Because he should have remained in the city of his refuge until the death of the high priest: but after the death of the high priest the slayer shall return into the land of his possession. 35:29 So these *things* shall be for a statute of judgment unto you throughout your generations in all your dwellings. 35:30 Whoso killeth any person, the murderer shall be put to death by the mouth of witnesses: but one witness shall not testify against any person *to cause him* to die. 35:31 Moreover ye shall take no satisfaction for the life of a murderer, which *is* guilty of death: but he shall be surely put to death. 35:32 And ye shall take no satisfaction for him that is fled to the city of his refuge, that he should come again to dwell in the land, until the death of the priest. 35:33 So ye shall not pollute the land wherein ye *are:* for blood it defileth the land: and the land cannot be cleansed of the blood that is shed therein, but by the blood of him that shed it. 35:34 Defile not therefore the land which ye shall inhabit, wherein I dwell: for I the LORD dwell among the children of Israel.